# అడవివెన్నెల

## నారి శ్రీయజ్ఞ



పెద్ద పెద్ద చెంపలు—
ఆ చెంపలకు చారడంత కళ్ళు.

కను రెప్పల అంచుల్లో తుమ్మెద రెక్కల్లావున్న వత్తయిన వెంట్రుకలు—

కాళ్ళు ముడుచుకొని మోకాలిపై గడ్డం ఆన్చి కూర్చున్న భంగిమలో వళ్ళో దాగిన బారెడుజడ తాలూకు కుచ్చులు—

పాలపిట్ట రంగు పట్టులంగా, అరణి మువ్వరంగు ఓణీ మోచేతులు దాటిన నల్లని జాకెట్టు—

గుండెలపై కొత్తగా చేయించుకొన్న మెరుస్తున్న లాకెట్ గొలుసు—

ఇవన్నీ ఒక ఎత్తయితే — ఆ అమ్మాయి ఒంటిరంగు ఒక ఎత్తు... పచ్చని బిళ్ళ చామంతి రంగు ఛాయ! ముట్టుకుంటే మరక పడుతుందేమో అన్నట్టుగా వున్న ఆ అపరంజి బొమ్మ "మధుమతి".

---

స్టాండర్డ్ కథలపోటీలో




బావమరిది కొడుకు పెళ్ళికి వెళ్ళి భోగంమేళంలోవున్న ఆ చక్కని చుక్క మధుమతిని చూసి మోహంతో అమాంతం కొనేసుకుని తన ఊరికి తెచ్చుకొంటున్నాడు "పెద్దరాయుడు".

# రెండవ బహుమతి పొందిన కథ

ముందు రాయుడి గుర్రపు బగ్గీ వెనుక మధుమతి వున్న మేనా!

వూరందరు రాయుడి సరదాకి ముసిముసిగా నవ్వుకున్నారు. మేనా కదిలిపోతుంటే ఆ అమ్మాయి ఎంత గొప్ప అందగత్తో చూడాలని ఆత్రం కానీ రాయుడిపై మున్న భక్తి, భయంతో తలుపు సందుల్లోంచి తొంగి చూస్తూ నిలబడిపోయారు అంతా.

మేనా సరాసరి ఊరి చివరవున్న రాయుడి తోట బంగ్లా దగ్గరకు వెళ్ళింది.

విన్నారుగదా... అలా... అంత వైభవంగా మధుమతిని తన వూరికి తెచ్చుకొని తనదాన్ని చేసుకొన్నాడు పెద్దరాయుడు. అప్పుడు మధుమతి వయస్సు పధ్నాలుగు సంవత్సరాలు.

ప్రకృతికి సంవత్సరంలో కొన్ని నెలలే వసంతం కానీ రాయుడికి మధుమతి వచ్చాక సంవత్సరం మొత్తం వసంతమే. అలా పది సంవత్సరాలు కనురెప్పల కౌగిళ్ళలో వెన్నలా మెత్తగా కరిగిపోయాయి.

మధుమతికి లోకమంతా రాయుడే! అక్కడ తోటలో పనిచేసే పాలేర్లు తప్ప మరో ముఖం తెలీదామెకు.

ఊళ్ళో రెండో గడప ఎక్కలేదు.

మరో బజారు చూడలేదు—

అలాగే జీవితాంతం సుమధుర సుఖాల్లో తేలిపోతూ బ్రతుకు గడిస్తే విధిని తల్చుకొనే వాళ్ళే వుండరేమో... అందుకే మధుమతిని క్రూరంగా కాటువేసింది.

పెద్దరాయుడికి హఠాత్తుగా పక్షవాతం వచ్చింది. వాతం కమ్ముతూనే ముందుగా మాట పడిపోయింది. ఆ తర్వాత నాలుగు రోజులకే ఆయన మరణించాడు. ఆ నాలుగు రోజులు ఆయన చూపంతా తోట వున్న దిక్కుకే, కళ్ళతో ఆయన అందర్నీ బ్రతిమిలాడాడు మధుమతిని పిలిపించమని.

నరనరాన స్వార్థం నిండిన మామూలు మనుష్యులు రాయుడి చుట్టూతా వున్న వాళ్ళు ఆయన అవస్థ గమనించినా వారి మనస్సులు మాత్రం కరగలేదు. చిన్నరాయుడి ఆజ్ఞప్రకారం రాయుడు విషయం మధుమతికి రాయుడు చనిపోయిన వారంవరకూ కూడా తెలీలేదు.

తెలిశాక అన్నం నీళ్ళు ముట్టకుండా రోజుల తరబడి ఏడ్చింది మధుమతి. ఆఖరి చూపైనా దక్కించుకోని తన దౌర్భాగ్యానికి కుళ్ళి కుళ్ళి ఏడ్చేరిది.

రాయుడు చనిపోగానే చిన్న రాయుడు ఆస్తులన్నీ అమ్మి సొమ్ము చేసుకొన్నాడు. చనిపోయిన పెద్దరాయుడు దెయ్యమై పీడిస్తాడేమోననే భయం కొద్దీ మాత్రం మధుమతి ఉంటున్న ఇల్లు ఆమెకి వదిలేసి ప్రక్కనున్న తోటను అమ్మేశాడు. తర్వాత రాయుడి కుటుంబం మొత్తం పట్టణం తరలి వెళ్ళిపోయింది.

మరో మనిషి తెలీని మధుమతికి అగచాట్లు ప్రారంభమయ్యాయి.

అస్సలు ఆ కులంలో పుట్టిన మనిషికి మరో మనిషి ప్రత్యేకంగా తెలియటానికి ఏమంత ప్రయాసపడక్కర్లేదు అన్నట్లుగా మధుమతిని పీడించటం మొదలుపెట్టారు ఊరివాళ్ళు. అడ్డుఅదుపు లేని మనుష్యులకి అనాధయిన ఆమె పట్ల విపరీతమైన మోహం కలిగింది. ఊరి పెద్దలు నలుగురు ఆమెను అదిరించి బెదిరించి తమ ప్రాపకంలోకి బలవంతంగా తీసుకొన్నారు.

***



ప్రమోషన్

"ఆఫీసులో నిద్రపోతున్నందుకు నిన్ను సస్పెండ్ చేస్తున్నాను" కోపంగా అన్నాడు ఆఫీసర్.

"అయ్యబాబోయ్! నేను నిద్రపోవడంలేద్సార్. ప్రమోషన్ రావాలని కళ్ళుమూసుకుని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను" బావురుమన్నాడు గుర్నాథం.

—ఎ.రమణకుమార్ (వైజాగ్)

*

ప్రేమ

"నాలో ఏంచూసి ప్రేమించావు రాజూ" అడిగింది రాణి.

"నీ మెడలో వున్న బంగారు గొలుసునుచూసి డియర్" చెప్పాడు రాజు.

—ముజఫర్ హుస్సేన్ (సిర్‌పూర్ కాగజ్‌నగర్)

చూస్తుండగానే కాలం తూనీగలా ఎగురుకుంటూ వెళ్ళిపోతూ పాతికేళ్ళ నేపథ్యాన్ని మిగిల్చింది మధుమతికి.

ఇప్పుడు పెద్దల పెత్తనం పిల్లల చేతుల్లోకి వెళ్ళింది. మధుమతికి కనీసం రెండు పూటలా కడుపునిండా పెట్టడానికి కూడా పెద్దల చేతుల్లో డబ్బు ఆడటం లేదు. అయినా శరీరం క్షీణించినా వన్నె తగ్గని మధుమతిని తమ నలుగురు తప్ప మరెవ్వరి కన్నూ పడకూడదని ఆ నలుగురు నాలుగు దిక్కులా కాటికాపరుల్లా



ఎన్నాళ్ళు?


'ఖుదాగవా' చిత్రం మొదలై సుమారు రెండేళ్ళు అవుతున్నా ఇంకా పూర్తికాలేదు.

అమితాబ్ – శ్రీదేవిలతోపాటు ఇందులో సంజయ్‌దత్ కూడా ముఖ్యపాత్రధారి.

అయితే ఇప్పుడు సంజయ్‌దత్ ఏవో కారణాలవలన నటించడంలేదట.

ఇప్పటికే బోల్డంత ఆలస్యమయింది. మళ్ళీ ఇదొకటి – మరి ఆ పాత్రకెవర్ని తీసుకుంటారో? లేదా కథని మార్చుకుంటారో చూడాలి!

–పద్మజ





## చెవుడు

"ఏవండీ! మిమ్మల్ని ఎంత పిలిచినా పలకడంలేదు.. మీకేమైనా బ్రహ్మచెవుడుందా?!" ఓ పెద్దమనిషిని అడిగాడు సూర్యం.

"అబ్బే లేదండి. నాకున్నది విష్ణుచెవుడు" చెప్పాడా పెద్దమనిషి

—డి.గోపి (తగరపువలస)

✱

## హక్కు

"ప్రజలారా... మనది ప్రజాస్వామ్యదేశం. మీకు ఇష్టంలేనివాటిని బహిష్కరించవచ్చు" అన్నాడు ఓ రాజకీయనాయకుడు.

అంతే! ప్రజలంతా సభలోనుండి వెళ్ళిపోయారు.

—పి.కృష్ణమూర్తి (హిందూపురం)

కాపలాకాస్తుంటారు.

వారం క్రితం పాదరి వచ్చి మధుమతికి ఒక నూతన మాట ఇచ్చి వెళ్ళాడు. నిన్నటివరకు ఆ మాటల్లోనే కాలక్షేపం చేసింది మధుమతి. ఈరోజు అది లేదు. నీరసం తన్నుకొస్తోంది. పంచపాళీలో దినిగిన పాకలమధ్య పడుకొని కనిపిస్తున్న ఆకాశంవైపు శూన్యంగా చూస్తూ పడుకొంది. అలా చూస్తున్న మధుమతి దూరంగా తోటలో కంచె పక్కనున్న వెలగచెట్టున విరగకాసిన వెలక్కాయలు కనిపించాయి. ఆ కాయల్ని చూడగానే కడుపులోని ఆకలి సుడులు తిరిగింది. అందితే ఆ కాయల్ని కోసుకొచ్చి కొందామని లేచి మెల్లగా అడుగులు వేస్తూ అటువైపు వెళ్ళింది.

గుత్తులు గుత్తులుగా వున్నా ఆ కాయలు చేతికి అందీ అందనంత ఎత్తులో ఉన్నాయి. మునివేళ్ళమీద నిలబడి కొయ్యాలనే ప్రయత్నంలో వుండగా...

"ఆగమ్మా — నేను కోస్తాను"

ఎవరా ఆ మాటలు అన్నదని వెనక్కి తిరిగి చూసింది. తన వెనకే తనకంటే పొడవున్న ఒక యువకుడు నిలబడివున్నాడు.

రెండడుగులు ప్రక్కకువేసి నిలబడి — అతన్ని పరీక్షగా చూసింది.

ఈవూరి వాడు అయ్యుండడు — అయితే తన ఇంటి ఛాయలకి రాడు. బహుశా — ఎవరో వూళ్ళోకి వెళ్తూ ఆగివుంటారు.

"వూళ్ళోకి దారి అటు బాబూ" చేత్తో చూపింది.

"వూళ్ళోనుంచే వస్తున్నానమ్మా. నేను వచ్చింది నీ కోసమే" అంటూ ఆ యువకుడు నాలుగు పెద్ద కాయలు కోశాడు.

"చాలు బాబూ అవునూ నాకోసం వచ్చావా?" విస్మయంగా అడిగింది.

అవును అన్నట్లుగా తలూపాడు అతను.

అయోమయంగా వుంది మధుమతికి. ఆలోచించే ఓపిక మనిషిలో లేదు. నిరాసక్తంగా మెల్లగా తన ఇంటివైపు నడిచింది.

మెల్లగా నడిచిపోతున్న ఆమెవైపు చూస్తూ కదుల్తున్న అతని కళ్ళల్లో కోటి వెలుగులు.

"అమ్మ... అమ్మ" అంటూ ఆ పదాలు అప్పుడే నేర్చుకొన్నట్లుగా పలకసాగాయి.

మధుమతి పంచపాళీలో గుంజకానుకొని కూర్చొని ఇప్పుడు చెప్పు అన్నట్టుగా అతనివైపు నిదానించి చూసింది.

"అమ్మా — నీకు ఇరవై ఏళ్ళక్రితం ఒక కొడుకు పుట్టాడు కదూ...?!" ప్రక్కనే కూర్చుంటూ అన్నాడు అతను.

"కొడుకా... నాకా...?


"అవును పెద్దనాయుడిగారికి నీకు"

మధుమతి లీలగా ఎక్కణ్ణించో మనసు మూలల్లోంచి గుర్తుకొస్తోంది గతం గురించి మర్చిపోయి చానాళ్ళయినా పేగుతెంచుకొని తన లోంచి వూపిరి పోసుకున్న ఆ జీవి గురించి మెల్లగా గుర్తొచ్చింది.

రాయుడితో కలిసివుంటున్నప్పుడు ప్రతినెలా గర్భం రాకుండా వుండటానికి మంత్రసాని చేత మందులు తినిపించేవాడు. ఒకసారి ఎలా జరిగిందో కానీ నెలలు దాటాయి. అది తెలిసి రాయుడికి బాగా కోపం వచ్చింది. మంత్రసానితో తీయించే ప్రయత్నం చేశాడు కానీ "పెద్ద ప్రాణానికే ముప్పు" అని చెప్పటంతో చికాకు పడ్డాడు. బిడ్డ పుట్టగానే వదిలిపెడ్తానని మధుమతి చెప్పాక కానీ ఆయన మనస్సు కుదుటపడలేదు.

అలా ఆయన అడగటం మధుమతి మీదవున్న అమితమైన ప్రేమవలనే. పిల్లలు పుడితే తనను పట్టించుకోదేమోనని భయం ఒకటయితే. పిల్లలు పుడితే ఆమె అందం పోతుందేమోనని ఇంకో భయం.

అన్న మాట ప్రకారం మధుమతి పుట్టిన పిల్లాడిని పురిట్లోనే రాయుడికప్పజెప్పింది. రాయుడ్ని అప్పుడప్పుడు పిల్లాడి గురించి అడిగితే






## స్టిల్ యంగ్

'శ్రతంజ్' సినిమాలో మిధున్‌చక్రవర్తి, జాకీషరీఫ్‌లు అన్నదమ్ములుగా నటిస్తున్నారు.

'శ్రతంజ్' సినిమాలో జాకీకి అన్నగా నటించడానికి ఎందుకు ఒప్పుకున్నానో నాకే ఆశ్చర్యంగా వుంది. నిజానికి చూడ్డానికి నేను జాకీకన్నా చిన్నవాడిలా కనబడతాను. మరో విషయం చెప్పనా. నాకు ఇరవై ఐదేళ్ళు అని చెప్పినా జనాలు నమ్మేసేంత కుర్రాడిలా ఉన్నాను' అంటున్నాడు మిధున్.

—వింజమూరి కృష్ణమూర్తి

సుతారంగా ఆమె బుగ్గమీద చిటికెలేస్తూ "దర్జాగా పెరుగుతున్నాడులేవే నీ కొడుకు!" అని హాస్యంగా అనేవాడు.

రాయుడు చనిపోయినప్పుడు అతని చావుకి ఏడవాలో లేక అతనితోపాటే సమాధి అయిన తన కొడుకు వివరం తెలీక ఏడవాలో అర్థంకాక పొగిలిపొగిలి ఏడ్చింది.

వేసవి మబ్బులా ఆమె ఆలోచనలన్నీ విడిపోయి నిజం మనస్సులో మెదిలింది.

"అవును బాబూ — నాకో కొడుకున్నాడు. కానీ వాడెక్కడ వున్నాడో నాకు తెలీదు. అవునూ... నీకెలా తెలుసు?" ఆరాగా అడిగింది

"నీ కొడుకుని నేనేనమ్మా!"

అక్కడున్న గాలి
కదులుతున్న ఆకు
పాడుతున్న పిట్ట
ఆగిపోయాయి

అంతెందుకూ — ఆడుతున్న మధుమతి గుండె ఒక్కక్షణం ఆగి మళ్ళీ కొట్టుకోవటం మదలెట్టింది.

"ఏంటి మళ్ళీ చెప్పు —!??

"నీ కొడుకునమ్మా నేను!

ఇది కలా... నిజమా... ఎప్పుడో ఇరవైఏళ్ళ క్రితం పురిట్లోనే వదులుకొన్న తన బిడ్డ ఈ రోజు తనంతై తన ముందు వున్నాడు.

కొడుక్కి బాగా దగ్గరగా జరిగి మొఖంలో మొఖంపెట్టి గుచ్చి గుచ్చి చూస్తూ పెద్ద నాయుడ్ని వెదుక్కుంది కాసేపు. ముఖమంతా గుడ్డిదానిలా ఆబగా తడిమింది. కాళ్ళు చేతులు అన్నీ తడిమి తడిమి చూసుకొంది. అంత కొడుకుని ఒక్కసారిగా చూస్తుంటే గడిచిన ఎడారి జీవితం, పడిన కష్టాలు, అనుభవించిన బలాత్కారాలు, అన్నీ గుర్తొచ్చి భయం కలిగించాయి. చల్లని చలిగాలిలో వణికే చిగురుటాకులా వణికిపోతూ కొడుకుని కావలించుకొని పెద్దపెట్టున ఏడ్చింది. ఆ ఏడుపు చూసి కొడుక్కి కన్నీళ్ళు ఆగలేదు. ఏడుస్తూనే చెప్పసాగాడు—

"అమ్మా — నాన్న నన్ను పట్టణంలోని అనాధాశ్రమంలో అప్పగించాడమ్మా. నేను పెరిగి పెద్దయ్యి బుద్ధిగా చదువుకొని ప్రయోజకుడనైన తర్వాతనే నా తల్లితండ్రి గురించి చెప్పమని వార్డెన్‌తో చెప్పి నన్ను అక్కడ వదిలాడు. వార్డెన్ నాకు స్నేహితుడు, నా పోషణార్థం కొంత డబ్బు కూడా ఇచ్చాడంట. నాకు మొన్ననే ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం రాగానే శరణాలయంనుండి బయటకి వస్తున్న నాకు వార్డెన్ చెప్పాడు నీ గురించి. అది తెలిసిన మరుక్షణం నుంచీ నేను అనాధను కాదన్న నిజం నన్ను నిలవనీయలేదమ్మా. వెంటనే అడ్రస్ ప్రకారం వెతుక్కుంటూ వచ్చాను. ఊళ్ళో బస్సు దిగగానే నాన్న గురించి అడిగితే చచ్చిపోయాడని, నీ గురించి అడిగితే ఇటువైపు నిశ్శబ్దంగా చూపించారు."

కొడుకు చెబుతున్న ప్రతి అక్షరం బీరుపోకుండా వింది మధుమతి.

"రాయుడు తనకన్యాయం చేశాడని అనుకొనేది. కానీ చెట్టంత కొడుకుని తనకు మిగిల్చి — కాళ్ళు చేతులు పడిపోయినప్పుడు దిక్కులేని చావు చావకుండా తనకో ఆధారం, తన మనిషిని మిగిల్చాడు" అని మనసులోనే తలచుకొంది.

"అమ్మా ఇంక మనకేం లోటు లేదమ్మా. నాకు నువ్వూ నీకు నేనూ వున్నాం. ఇప్పుడు రాత్రికి బస్ లేదంట. రేపు ప్రొద్దున్నే పట్నం వెళ్ళిపోదాం".

"అలాగే బాబూ — అవునూ నువ్వు ప్రొద్దున్న ఎప్పుడనగా బయల్దేరావో. ఏమో... కడుపునిండా నీకు అన్నంపెట్టే స్థితిలో లేనయ్యా — ఆ వెలక్కాయలు కాల్చి పెడతాను; తింటావా బాబూ..."

తల్లి కాబట్టి దగ్గరవగానే ముందుగా పొట్ట తడిమిచూస్తుంది.

"అలా ఊళ్ళోకి వెళ్ళి తినడానికి ఏమైనా తెస్తానుండమ్మా" అంటూ లేచాడు కొడుకు.

వెళ్తున్న కొడుకుని గర్వంగా చూసుకొంది.



**జవాబు**

బయట్నుంచి ఎండలోపడి వచ్చిన మొగుడ్ని అడిగింది కాంతం.

"మీరు వెళ్ళిన పని కాయా? పండా?"

"పుచ్చు" అని ఠక్కున చెప్పాడు.

"!!!"

—వై.ఎస్.ఎన్.ఎస్.శర్మ (కొత్తగూడెం)



## ఇల్లు—ఇల్లాలు

'అందరి గురించి నాకు తెలీదుగానీ... గోవిందా మాత్రం అందరిలాంటివాడు కాదు.


ఇంట్లో రుచికరమైన వంట వున్నప్పుడు హోటల్‌లో తినాలని ఎవరైనా కోరుకుంటారా?

అలాగే భార్యాభర్తల విషయంలో కూడా.

ఇంట్లో పెళ్ళాం స్వర్గం చూపిస్తుంటే బయట సుఖం కోసం లొట్టవేసే మగాడు కాదు నా మొగుడు.

'ఇల్లు ఇల్లే... బజారు బజారే...' అంటోంది గోవింద అర్ధాంగి సునీత.

—వి.జగదీష్





### వుంటే

హన్మంతరావు గొప్పగా చెప్పుకుంటూ

"నా మీద ప్రేమనో కోపాన్నో నా భార్య నా షర్ట్‌ను ఉతకడంలో చూపిస్తోంది"

"ఎలా"

"ప్రేమ వుంటే నా షర్ట్‌ను విడిచినప్పుడు ఉతుకుతుంది. కోపంగా వుంటే వేసుకున్నప్పుడు ఉతుకుతుంది"

—పద్మశ్రీ (మాణిక్యారం)

అనుకోకుండా లక్షల ఆస్తి కాదు కాదు... స్వయంగా ఆ దేవుడే ఆ ముంగిట వాలినట్టుగా ఆమెకు అనిపిస్తోంది.

ఊళ్ళోనించి తెచ్చినవి ముందుగా కొడుక్కి తనచేతుల్తో తినిపించింది మధుమతి. గోరుముద్దలు తినిపించే అదృష్టాన్ని కోల్పోయిన ఆ తల్లి ఇన్నాళ్టికి మళ్ళీ ఆ అనుభూతిని పొందుతోంది.

దారి తప్పి తిరిగి తిరిగి గూడు చేరిన పక్షిలా తల్లి సమక్షంలో నిశ్చింతగా నిదురపోయేడు వెంటనే.

మధుమతికి మాత్రం నిద్రపట్టలేదు. అసలు. నిద్రే పట్టనంత ఆనందంగా వుంది. నిద్రపోతున్న కొడుకుని పదే పదే చూసుకుంటోంది. కాసేపు ఇంట్లోకి బయటకు తిరుగుతోంది.

వెన్నెల్లో తోట వైపుగా వెళ్ళింది. పదే పదే గడిచిన రోజులన్నీ తలచుకొంది. రాయుడు వున్న రోజుల్లో తోట మధ్యలో వున్న పెద్ద అరుగుపై రాత్రుళ్ళు తాను నాట్యం చేస్తుంటే ఆ వెన్నెల్లో తనని చూసి పరవశించిపోయేవాడు రాయుడు. రాయుడుతోనే గజ్జెలు పారేసింది.

ఈ ఇల్లు తనది కాకపోయినా తాను తిరిగిన ఆ తోట, తాను పాతికేళ్ళనాడు అడుగు పెట్టిన ఈవూరు రేపు వదిలి పోవాలనుకొంటేనే గొప్ప దిగులుగా వుంది. అంతా కలియతిరిగి కళ్ళనిండుగా చూసుకొంది.

తూర్పున పొడుస్తున్న తొలి పొద్దును చూస్తూ ఈ వూరిలో నేను చూసే మరిపొద్దు కదా అనుకొంటూ సూర్యుడికి నమస్కరించింది.

***

బస్ ఎక్కడాన్కి ఊళ్ళోకి వెళ్తూన్న మధుమతికి కొంత సిగ్గుగాను కొంత గర్వంగానూ వుంది.

"ఇంతవరకూ నేను ఊళ్ళోకిరాలేదు" అంది కొడుకుతో.

తల్లిపడ్తున్న ఆనంద సంక్షోభాన్ని చూస్తూ లోలోన నవ్వుకొంటున్నాడు కొడుకు.

"పిచ్చితల్లి — ప్రపంచమే ఎరగదు. ఇకనుంచయినా తల్లికి అన్నీ చూపించాలి. అన్నీ చెబ్తూ ఆమె తృప్తిగా బ్రతికేట్టు — ఆఖరిలో ప్రశాంతంగా తనతో గడిపేట్టుగా చూసుకోవాల్సిన బాధ్యత తనకెంతైనా వుంది" అని అనుకొంటూ నడుస్తున్నాడు కొడుకు.

అల్లంత దూరంలో బస్ ఆగివుంది.

"అమ్మా — త్వరగా పద; మళ్ళీ ఆ బస్ వెళితే ఇంకోటి లేదు ఇప్పట్లో" తల్లిని హెచ్చరించాడు.

ఎదురుగా పాతికమంది వరకు కట్టకట్టుకొని వచ్చినట్టుగా మధుమతి ముందు ఆగారు. వాళ్ళందరి ముందు ఊరిపెద్దలు నలుగురు—

"ఏమే — పట్నంపోడు కావాల్సివచ్చాడా నువ్వు లేచిపోవడానికి?"

"ఎవడివిరా నువ్వు — ఎంత ధైర్యంగా మా ఆడదాన్ని లేపుకుపోతూన్నావ్‌రా?"

"ఆం... నీకు ఈ వయసులో కుర్రాడు కావాల్సి వచ్చాడా?"

"కుర్రాళ్ళకి ఈ వూరు గొడ్డుపోయిందనుకున్నావా?"

ఒకడు మధుమతి జుట్టు పట్టుకొన్నాడు.

"ముందువాడి పని చూడండిరా!"

అంతే!

పది కర్రలు లేచాయి ఒక్కడి మీదకు.


"వాడు నా కొడుకు" అనే మాట గాల్లో తేలిపోయింది.

లేచిన కర్రల దెబ్బ తగలరాని చోట తగలటం మధుమతి కొడుకు వెంటనే నేల కూలటం క్షణాల్లో జరిగాయి.

***

పాతికేళ్ళ జీవితంలో చిట్టచివరి అధ్యాయంలో ఎదురయిన ఒక్కరోజు నిజం — కలలాగ... కాదు... ఒక పీడ కలలాగా కరిగిపోయింది. మిగిలించి మతి భ్రమించిన మధుమతి.

ఇప్పటికీ ఆ వూరి చివర రోడ్డుప్రక్కన కూర్చుని "ఊళ్ళోకి పోకండి. చంపేస్తారు" అని చెబుతూ వుంటుంది ఎవరు కనబడ్డా. ✱






### మరో హిట్

రాజేష్‌ఖన్నా అమితాబ్‌బచ్చన్‌ని ఇంటికి ఆహ్వానించాడు. ఆ కబుర్లు... ఈ కబుర్లు చెప్పుకున్నాక అసలు విషయం బయట పెట్టాడు రాజేష్‌ఖన్నా.

'నేను ఓ సినిమా తీద్దామనుకుంటున్నాను. అందులో మనిద్దరం కలిసి నటిస్తే బాగుంటుంది. కథ నాది. డైరెక్టర్ మీ ఛాయిస్. దానివల్ల పిక్చర్‌లో మన ఇద్దరి పాత్రలకీ ఈక్వల్ ఇంపార్టెన్స్ ఉండి... బాలెన్స్‌డ్‌గా ఉంటుంది' అన్నాడు.

అమితాబ్ చిన్నగా నవ్వి 'గుడ్ ప్రపోజల్. ఓకే' అంటూ చెయ్యి కలిపాడు.

—వి. కె. విశ్వనాథ్